# బయాలజీ

## గతంలో అడిగిన ప్రశ్నలు:

1. ఒపారిన్ ఏ జీవశాస్త్ర శాఖకు చెందినవాడు? (గ్రూప్-2, 2000)
   ఎ) జీవపరిణామం బి) డీఎన్‌ఏ నిర్మాణం సి) ఎ,బి డి) ఏదీ కాదు
   **సమాధానం:** ఎ
2. స్టాన్లీ మిల్లర్ ప్రయోగం ఏ సిద్ధాంతాన్ని స్థిరీకరించింది? (గ్రూప్-1, 1999)
   ఎ) ప్రత్యేకమైన సృష్టి బి) స్వతఃసిద్ధ మూలకం
   సి) జీవితం శాశ్వతత్వం డి) రసాయనవాదం
   **సమాధానం:** డి

## b) జీవుల వర్గీకరణ:

ఈ అంశంలో జీవుల రెండు , ఐదు రాజ్యాల వర్గీకరణలోని ముఖ్యమైన పాయింట్లను మాత్రమే చదవాలి.

జంతువుల వర్గీకరణ విషయానికి వస్తే వివిధ రకాలైన జంతువులు, వాటి ఆర్థిక ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చదవాలి.

## గతంలో అడిగిన ప్రశ్నలు:

1. కింది వాటిలో ముత్యాల నిర్మాణంలో సంబంధం ఉన్నది? (గ్రూప్-1, 1995)
   ఎ) పెక్టిన్ బి) పింక్టాడా సి) మైటిలస్ డి) నాటిలస్
   **సమాధానం:** బి
2. అంతరాస్థిపంజరం ఉన్న అకశేరుకం? (గ్రూప్-1, 1995)
   ఎ) నత్త బి) స్టార్‌ఫిష్ సి) కటిల్‌ఫిష్ డి) బార్నకిల్స్
   **సమాధానం:** సి

## c) పోషణ-పోషక పదార్థాలు:

ఈ అంశం నుంచి కచ్చితంగా ఒకటి లేదా రెండు ప్రశ్నలు అడుగుతారు. వీటిలో ముఖ్యమైనవి...

1) ప్రోటీన్‌లు (మాంసకృత్తులు) 2) కార్బోహైడ్రేట్స్ (పిండి పదార్థాలు)
3) ఫ్యాట్స్ (కొవ్వులు) 4) విటమిన్లు
5) మినరల్స్ (ఖనిజ మూలకాలు)

పై పోషక పదార్థాలు ఏయే ఆహారం నుం చి లభ్యమవుతాయి. వాటి ఉపయోగం, ఆయా పోషక పదార్థాల లోపం వల్ల కలిగే వ్యాధి, ఇలా మూడు కోణాల్లో అధ్యయనం చేయాలి.

**గతంలో అడిగిన ప్రశ్నలు:**

1. కింది వాటిలో విటమిన్? (గ్రూప్-1, బ్యాక్‌లాగ్-2000)

ఎ) ఇన్సులిన్ బి) రైబోఫ్లావిన్ సి) అడ్రినాలిన్ డి) కెరాటిన్

సమాధానం: బి

2. పండ్లలో చక్కెర ఏ రూపంలో ఉంటుంది? (గ్రూప్-1, బ్యాక్‌లాగ్-2000)

ఎ) సుక్రోస్ బి) గ్లూకోస్ సి) ఫ్రక్టోస్ డి) హెక్సోస్

సమాధానం: సి

3. కింది వాటిలో ఇనుము ఎక్కువగా ఉండేది? (గ్రూప్-2, 2000)

ఎ) పాలు బి) గుడ్లు సి) పచ్చి కూరగాయలు డి) చిక్కుడు

సమాధానం:సి

4. పసుపు పచ్చని పండ్లలో ఉండే విటమిన్? (గ్రూప్-2, 2000)

ఎ) సి బి) బి$_2$ సి) డి డి) ఎ

సమాధానం: డి

5. 'కెసిన్' అనే ప్రోటీన్‌ను కలిగి ఉండేది?

(గ్రూప్-1, 1999)

ఎ) రక్తం బి) మూత్రం సి) జీవద్రవ్యం డి) పాలు

సమాధానం: డి

## d) మానవుడు వ్యవస్థలు:

మానవునిలోని జీర్ణ వ్యవస్థ నుంచి ప్రత్యుత్పత్తి వ్యవస్థ వరకు అధ్యయనం చేయాలి. శరీరంలో ఆయా వ్యవస్థల నిర్మాణం, పని విధానం, వాటి ప్రాధాన్యతలను తెలుసుకోవాలి. ఇలా చదవడం వల్ల అనువర్తనాలతో కూడిన ప్రశ్నలకు సమాధానాలు గుర్తించడం సులువవుతుంది.

## గతంలో అడిగిన ప్రశ్నలు:

1. కోసిన తర్వాత 2-3 వారాల్లోనే తన పూర్వ శక్తిని దాదాపు 85 శాతం వరకూ పెంచుకునే సామర్థ్యమున్న మానవ శరీర అవయవం? (గ్రూప్-1, 2004)

ఎ) మెదడు బి) మూత్రపిండం సి) శ్వాసకోశం డి) కాలేయం

సమాధానం: డి

2. బారియాట్రిక్స్ శస్త్ర చికిత్స అంటే ఏమిటి? (గ్రూప్-1, 2004)

ఎ) గుండె బైపాస్ సర్జరీ బి) మెదడుకు చికిత్స

సి) కడుపునకు చేసే బైపాస్ సర్జరీ డి) సియామీ కవలలను విడదీసే చికిత్స

సమాధానం: సి

3. మానవుని సలైవా (లాలాజలం)లో ఉండే ఎంజైమ్? (గ్రూప్-2, 2003)

ఎ) రెనిన్ బి) ప్రోటియేస్ సి) ఎమైలేస్ డి) లైపేస్

**సమాధానం: సి**

4. **కొమ్ములు, గోళ్లు, వెంట్రుకలో ఉండే ప్రోటీన్?** (గ్రూప్–2, 2002)

ఎ) కెరాటిన్ బి) బోటాక్స్ సి) రికెట్స్ డి) కెసిన్

**సమాధానం: ఎ**

5. **పక్షులకు లేనివి?** (గ్రూప్–2, 2001)

ఎ) ఎముకలు బి) నరాలు సి) కనురెప్పలు డి) చెమట గ్రంథులు

**సమాధానం: డి**

6. **అందరికీ ఉపయోగపడే రక్తం గ్రూప్?** (గ్రూప్–2, 2000)

ఎ) A బి) B సి) AB డి) O

**సమాధానం: డి**

7. **'రూట్ కనాల్ థెరపీ' ఏ రోగ చికిత్స?** (గ్రూప్–2, 2000)

ఎ) దెబ్బతిన్న మూత్రనాళం బి) దెబ్బతిన్న రక్తనాళాలు

సి) దెబ్బతిన్న గోళ్లు డి) దెబ్బతిన్న పళ్లు

**సమాధానం: డి**

మానవునిలోని వివిధ అవయవాల గురించి అధ్యయనం చేసేటప్పుడు వాటిని ప్రభావితం చేసే వ్యాధుల గురించి కూడా చదవాలి.

1. **హెపటైటిస్ ఏ అవయవానికి సంబంధించిన వ్యాధి?** (గ్రూప్–2, 2000)

ఎ) గుండె బి) కాలేయం సి) మూత్రపిండాలు డి) పేగు

**సమాధానం: బి**

2. **మానవుని వెన్నెముకకు సంబంధించిన వ్యాధి?** (జేఎల్–2003)

ఎ) హైపోథర్మియా బి) కాటరాక్ట్ సి) సెర్వైకల్ స్పాండినోసిస్ డి) హెర్నియా

**సమాధానం: సి**

## గతంలో అడిగిన ప్రశ్నలు:

1. **జీవరాశుల్లో ఒకే ఒక అణువు మాత్రమే దానికి అదే ప్రతికృతి చేయగలదు. అది?** (ఎస్ఐ – 2008)

ఎ) డీఎన్ఏ బి) ఆర్ఎన్ఏ సి) డీఎన్ఏ, ఆర్ఎన్ఏ డి) ప్రోటీన్

**సమాధానం: ఎ**

2. **ప్రోటీన్ల తయారీలో రైబోసోమ్‌లకు సమాచారాన్ని అందించేది?** (ఎంపీడీవో–1997)

ఎ) డీఎన్ఏ బి) ఎంఆర్ఎన్ఏ సి) గ్వానిన్ డి) ఏటీపీ

**సమాధానం: బి**

3. కేన్సర్ నిర్ధారణకు చేసే పరీక్ష? (ఎండోమెంట్ ఆఫీసర్ టెస్ట్ - 2008)

ఎ) మూత్రపరీక్ష బి) బయాప్సీ సి) రక్త పరీక్ష డి) ఎక్స్‌రే

సమాధానం: బి

4. పుట్టబోయే బిడ్డ లింగ నిర్ధారణ దేని వల్ల సంభవిస్తుంది? (గ్రూప్-2, 2000)

ఎ) తండ్రి క్రోమోసోమ్ బి) తల్లి క్రోమోసోమ్

సి) తల్లిదండ్రుల Rh కారకం డి) తండ్రి రక్తం గ్రూప్

సమాధానం: ఎ

5. డీఎన్ఏ అణువు నమూనాను కనుగొన్నది? (గ్రూప్-1, 1994)

ఎ) వాట్సన్, క్రిక్ బి) హరగోబింద్ ఖోరానా

సి) ఎం.ఎస్.స్వామినాథన్ డి) జె.సి. బోస్

సమాధానం: ఎ

## జన్యుశాస్త్రం - అనువర్తనాలు

1. మనుషుల్లో వంశపారంపర్యంగా వచ్చే జబ్బు? (గ్రూప్-2, 2000)

ఎ) టైఫాయిడ్ బి) కేన్సర్ సి) పోలియో డి) కలర్ బ్లైండ్‌నెస్

సమాధానం: డి

2. జీవుల్లో వంశపారంపర్య లక్షణాలను కలిగించేది? (గ్రూప్-2, 1991)

ఎ) ఏటీపీ బి) ఎఫ్ఏడీ సి) డీఎన్ఏ డి) హిమోగ్లోబిన్

సమాధానం: సి

3. జీనోమ్ మ్యాపింగ్ అంటే? (జేఎల్-2003)

ఎ) జన్యువుల మ్యాపింగ్ బి) నాడీ కేంద్రాల మ్యాపింగ్

సి) బ్లడ్ గ్రూప్ మ్యాపింగ్ డి) జ్ఞానేంద్రియాల మ్యాపింగ్

సమాధానం: ఎ

4. హిమోఫీలియాను కలుగజేసేది? (ఏఈఈఎస్-2007)

ఎ) ఫంగల్ ఇన్ఫెక్షన్ బి)వైరల్ ఇన్ఫెక్షన్ సి)మ్యుటంట్ జీన్

డి) బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్

సమాధానం: సి

5. ఇది ఒక లింగ సహలగ్న వ్యాధి?

(గ్రూప్-1, 1988)

ఎ) రక్త హీనత బి) మరాస్మస్ సి) హిమోఫీలియా డి) ఎయిడ్స్

సమాధానం: సి